21-06-2025
శనివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

ప్రభాత
# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 264 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి

## ఇది కదా మోదీ దౌత్యం అంటే..

- భారత విమానాలకు మాత్రమే ఎయిర్ స్పేస్ తెరిచిన ఇరాన్!
- ఇజ్రాయెల్‌తో యుద్ధం వేళ ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఒక్క భారతీయ విమానాలను మాత్రమే తమ దేశ గగనతలంలోకి అనుమతిస్తామని ప్రకటించింది. భారతీయ విమానాలకు ఇరాన్ ఎయిర్ స్పేస్ తెరిచింది. దీంతో మూడు భారతీయ విమానాలు ఇరాన్‌కు బయలుదేరుతున్నాయి. ఆపరేషన్ సింధూను మరింత వేగవంతం చేయాలని కేంద్రం నిర్ణయించింది.



2 లో

## అంధ విద్యార్థుల గీతాలాపన..

- కంటతడి పెట్టిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము!
- రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము శుక్రవారం డెహ్రాడూన్‌లో పర్యటించారు. ఇవాళ తన పుట్టిన రోజు సందర్భంగా జాతీయ దృష్టి దివ్యాంగజన సాధికారత సంస్థ విద్యార్థులతో ఆమె కొంత సమయాన్ని గడిపారు. అయితే రాష్ట్రపతి జన్మదిన సందర్భంగా.. అంధ విద్యార్థుల ఆమె కోసం ప్రత్యేకమైన పాట పాడారు. ఆ పాట విన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భావోద్వేగానికి గురయ్యారు. వేదిక మీదే కన్నీళ్లు పెట్టుకున్నారు.



2 లో

## అంబేద్కర్ ని కాళ్ల దగ్గర పెడతారా..

- మేము హృదయంలో ఉంచుకుంటాం..
- లాలుకు మోడీ కౌంటర్
- మరో ఆరు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న బీహార్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోకస్ పెంచారు. సివాన్‌లో భారీ సభకు హాజరయ్యారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. పాట్నా-గోరఖ్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు. ఎన్డీఏ కూటమి తరపున ప్రచారం చేస్తున్నారు మోదీ. ఈ సభకు బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పాల్గొన్నారు. దాదాపు రూ. 10 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు.



2 లో



# యోగాంధ్రలో మోదీ

## విశాఖకు అరుదైన రికార్డు..!!

**జయభేరి, విశాఖపట్నం :**

యోగా అనేది కేవలం శరీర వ్యాయమమే కాదు.. ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్న ఒక ఘనమైన కార్యక్రమం. యోగా సంగం 2025 పేరుతో ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోన్న యోగా వేడుకకు భారత్ సిద్ధమైంది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు భారత్‌లో లక్షకు పైగా వేదికలు, కొన్ని లక్షల మంది ఈ వేడుకలో పాల్గొనేందుకు తరలి వస్తున్నారు. చరిత్ర గర్వగా చెప్పుకునేలా శ్వాస, శరీరం, సఖ్యత ఒకే గొడుగు కిందకు రానున్నాయి. "ఒక భూమి.. ఒక ఆరోగ్యం కోసం యోగా" అనేది ఈ ఏడాది యోగా థీమ్‌గా ఉంది. ఇక ఈ సారి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ప్రధాని నరేంద్ర మోదీ యోగాంధ్ర కార్యక్రమంలో స్వయంగా పాల్గొని యోగాసనాలు వేయనున్నారు.విశాఖలోని ఆర్కే బీచ్ నుంచి 26 కిలోమీటర్ల పొడవున అంటే భోగాపురం వరకు యోగా కారిడార్‌ను తయారు చేసింది ఏపీ ప్రభుత్వం.

...మిగతాది 2 లో

# రెండు గిన్నిస్ రికార్డులు

- చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర-2025..
- సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**జయభేరి, విశాఖపట్నం :**

చరిత్రలో నిలిచిపోయేలా యోగాంధ్ర2025కు ఏపీ సర్కార్ శ్రీకారం చుట్టింది. ప్రపంచ రికార్డు సృష్టించేలా సాగరతీరంలో లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు రంగం సిద్ధమవుతోంది. 'యోగా ఫర్ వన్ ఎర్త్‌వన్ హెల్త్' నినాదంతో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు చంద్రబాబు. యోగాంధ్రతో రెండు గిన్నిస్ రికార్డుల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో 26 కిలోమీటర్ల పరిధిలో 3 లక్షల 19 వేల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. యోగా మన జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు నిర్వహించినున్నట్లు తెలిపారు.

**యోగా వేడుకల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ యోగా మ్యాట్, టీషర్టు**

యోగా వేడుకల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఒక మ్యాట్, టీషర్టులు ఇవ్వనున్నారు. ఇక యోగాడే నేపథ్యంలో విశాఖలో అణువణువు నిఘా పెట్టారు పోలీసులు. కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతర పర్యవేక్షణ జరుగుతుంది. ప్రధాన వేదిక ఆర్కే బీచ్ రోడ్‌లో అదనపు భద్రత ఏర్పాటు చేశారు. 2వేలకు పైగా సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేశారు. డ్రోన్లు, బాడీ వార్న్ కెమెరాలతో నిఘా పెట్టారు. కీలక రూట్లలో ఐదు కిలోమీటర్ల రేడియేషన్‌లో నో ఫ్లయింగ్ జోన్.. రెడ్ జోన్‌గా డిక్లేర్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పన్నెండు వేల మంది సిబ్బంది సేవలు వినియోగించుకోనున్నారు.

...మిగతాది 2 లో



# కొట్లాడితే ఏమొస్తుంది..

- కూర్చుని మాట్లాడుకుంటే పోలా..
- బేసిన్‌లో నీళ్లకు భేషజాలు ఎందుకు? : సీఎం రేవంత్

**జయభేరి, హైదరాబాద్ :**

కొట్లాడుకుంటే ఏమొస్తుంది? కూర్చుని పరిష్కరించుకుంటే సరిపోద్ది కదా. బేషజాలకు పోతే ఏమొస్తుంది. బేసిన్ల లెక్కలు తేల్చుకోవడమే కదా కావాల్సింది. రండి.. మాట్లాడుకుందాం.. నీటి వాటాలపై క్లారిటీకి వద్దామంటూ.. ఆంధ్రప్రదేశ్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య తెగని పంచాయితీ ఏదైనా ఉందంటే.. అది జల జగడమే. గోదావరి, కృష్ణా నదిపై ప్రాజెక్టులు, నీటి కేటాయింపుల విషయంలో మొదటి నుంచీ వివాదాలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఏపీ బనకచర్ల ప్రతిపాదనతో జల జగడం మరింత ముదిరింది. ఈ ప్రాజెక్ట్‌తో ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని ఏపీ వాదిస్తున్నప్పటికీ.. తెలంగాణలో పార్టీల మధ్య యుద్ధమే నడుస్తోంది. బనకచర్లను అడ్డుకుని తీరాలనే లక్ష్యంతో ఉన్నాయి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు. ఈ విషయంపై కేంద్రాన్ని సైతం సంప్రదించింది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ విషయంలో ఓ వైపు పోరాటం చేస్తూనే.. మరోవైపు రాజీకి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. జల వివాదాలపై ఏపీతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. గొడవలు

...మిగతాది 2 లో



## అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలి

### పోలీసులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

**జయభేరి, అమరావతి, జూన్ 20:**

వైఎస్ జగన్ పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పర్యటనలో వైసీపీ పార్టీ నేతలు చంపేస్తాం, నరికేస్తాం అంటూ బహిరంగంగానే విధ్వంసం సృష్టించడంపై.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అనుమతులు లేకుండా డీజేలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు నిబంధనలు తుంగలో తొక్కి ఇరువురు వ్యక్తుల మరణానికి కారణమైనందుకు ఇప్పటికే పోలీసులు చర్యలకు దిగారు. అల్లర్లకు కారణమైన వారిపై వరసగా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఉపముఖ్యమంత్రి పవన్ పోలీసులకు ఆదేశమిచ్చారు. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని సూచించారు.

...మిగతాది 2 లో

# కవిత ఫోన్ ట్యాపింగ్ జరిగిందా..!?

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇది కదా మోదీ దౌత్యం అంటే..

ఇజ్రాయెల్‌తో యుద్ధం వేళ ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఒక్క భారతీయ విమానాలను మాత్రమే తమ దేశ గగనతలంలోకి అనుమతిస్తామని ప్రకటించింది. భారతీయ విమానాలకు ఇరాన్ ఎయిర్ స్పేస్ తెరిచింది. దీంతో మూడు భారతీయ విమానాలు ఇరాన్‌కు బయలుదేరుతున్నాయి. ఆపరేషన్ సింధూను మరింత వేగవంతం చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగా 1000 మంది విద్యార్థులను భారత్‌కు తీసుకొస్తున్నారు. ఇప్పటికే 120 మంది భారతీయ విద్యార్థులను కేంద్రం స్వదేశానికి తరలించింది. ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయ విద్యార్థులకు భూమార్గం మీదుగా అర్మేనియా తీసుకొచ్చి అక్కడి నుంచి భారత్‌కు తరలించారు. ఇరాన్ తన గగనతలాన్ని భారతదేశం కోసం తెరిచింది. ఈ గగనతలం సాధారణంగా మూసివేశారు. భారత ప్రభుత్వం "ఆపరేషన్ సింధు" కింద ఇరాన్‌లో చిక్కుకున్న విద్యార్థులను తరలిస్తోంది. రెండు రోజుల్లో దాదాపు 1,000 మంది భారతీయ విద్యార్థులు ఢిల్లీకి చేరుకుంటారని భావిస్తున్నారు. ఈ విద్యార్థులు ఇరాన్‌లోని ఘర్షణలు జరుగుతున్న నగరాల్లో చిక్కుకుపోయారు. మొదటి విమానం ఈ రాత్రి రాత్రి 11:00 గంటలకు ఢిల్లీకి చేరుకుంటుంది. భారతీయ విద్యార్థులను సురక్షితంగా తరలించడానికి ఇరాన్ ఈ చర్య తీసుకుంది. చాలా అంతర్జాతీయ విమానాలకు ఇరాన్ గగనతలం మూసివేసింది. ఇజ్రాయెల్ఇరాన్ దళాల మధ్య క్షిపణి దాడులు, డ్రోన్ దాడులు జరుగుతున్నాయి. అయినప్పటికీ, భారతదేశానికి తన విద్యార్థులను తరలించడానికి ప్రత్యేక మార్గం అనుమతి ఇవ్వడం జరిగింది.

రెండవ విమానం శనివారం(జూన్ 21) ఉదయం చేరుకుంటుంది. మూడవ విమానం శనివారం సాయంత్రం చేరుకుంటుంది. మోదీ ప్రభుత్వం విద్యార్థులను వీలైనంత త్వరగా భారతదేశానికి తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. "ఆపరేషన్ సింధు" అనేది అత్యవసర తరలింపు కార్యక్రమం అని అధికారులు చెబుతున్నారు. ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయ విద్యార్థులను సురక్షితంగా తిరిగి తీసుకురావడమే దీని ఉద్దేశ్యం. ఇరాన్ భారతదేశానికి ప్రత్యేక అనుమతి ఇచ్చింది. దీనివల్ల భారతదేశం తన పౌరులను సురక్షితంగా తరలించడానికి వీలు కలుగుతుంది. భారతదేశానికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉందని ఇరాన్ తెలిపింది. ఇజ్రాయెల్ఇరాన్ యుద్ధం మధ్య ఇరాన్ నుండి భారతీయ పౌరులను తరలించిన తర్వాత, ఇజ్రాయెల్ నుండి పౌరులను తరలించడానికి భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధు' గురించి ఒక సమాచారం ఇచ్చింది. ఆపరేషన్ సింధుపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన అధికారిక సమాచారం ప్రకారం, ఇజ్రాయెల్ఇరాన్ మధ్య ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఇజ్రాయెల్ నుండి బయలుదేరాలనుకునే భారతీయ పౌరులను ఇజ్రాయెల్ నుండి తరలించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఇజ్రాయెల్ నుండి భారతదేశానికి వారి ప్రయాణం మొదట భూ సరిహద్దు గుండా ఉంటుంది. ఆ తర్వాత వాయుమార్గం ద్వారా భారతదేశానికి చేరుకోవడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. 'ఆపరేషన్ సింధు' దృష్ట్యా, టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం భారతీయులను తరలించడానికి ఏర్పాట్లు చేస్తుందని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారతీయ పౌరులు టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయంలో తమను తాము నమోదు చేసుకోవాలని మంత్రిత్వ శాఖ అభ్యర్థించింది. అలాగే, ఏవైనా సందేహాలు ఉంటే, టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24/7 కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని మంత్రిత్వ శాఖ సూచించింది. విదేశాల్లో ఉన్న భారతీయ పౌరుల భద్రతకు భారత ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తుంది. సాధ్యమైన అన్ని సహాయాన్ని అందించే లక్ష్యంతో రాయబార కార్యాలయం సమాజంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది.

## అంధ విద్యార్థుల గీతాలాపన..

మూడు రోజుల పర్యటనలో భాగంగా ప్రస్తుతం డెహ్రాడూన్‌లో పర్యటిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. శుక్రవారం తన జన్మదినం సందర్భంగా ఆమె డెహ్రాడూన్‌లోని జాతీయ దృష్టి దివ్యాంగజన సాధికారత సంస్థ విద్యార్థులతో కొంత సమయాన్ని గడిపారు. అక్కడి అంద విద్యార్థులతో సరదాగా కొద్ది సేపు సంభాషించారు. అయితే రాష్ట్రపతి రాకతో అక్కడికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ఇవాళ రాష్ట్రపతి ముర్ము పుట్టినరోజు కావడంతో.. ఆ సంస్థ విద్యార్థులు ద్రౌపతి ముర్ము కోసం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంధ విద్యార్థుల పాట పాడుతూ ఓ ప్రదర్శన చేశారు. ఈ విద్యార్థుల ప్రదర్శన చూసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భావోద్వేగానికి గురయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరత్ అవుతోంది. ఈ వీడియోలో.. రాష్ట్రపతి ముర్ము వేదికపై కూర్చుని ఉండగా.. అక్కడున్న అంధ విద్యార్థులు ఆమె కోసం ఓ పాటను పాడుతూ ప్రదర్శన చేశారు. ఆ విద్యార్థులు పాడిన పాట, వారి ప్రదర్శన చూసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మము ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. ఏకంగా వేదికపైనే కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. నా ప్రజా జీవితంలో హృదయాన్ని హత్తుకునే క్షణాల్లో ఇది కూడా ఒకటి అని ఆమె అన్నారు. కల్మషం లేని ఆ చిన్నారుల స్వరం, వారి బలం, స్ఫూర్తి దేశ నిజమైన ఆత్మను ప్రతిబింబిస్తుందని రాష్ట్రపతి ముర్ము తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతో పాటు, డెహ్రాడూన్ ముఖ్యమంత్రి ధామి, గవర్నర్ గుర్మీత్ సింగ్ కూడా పాల్గొన్నారు.

## అంబేద్కర్ ని కాళ్ల దగ్గర పెడతారా..

ఆర్జేడీకాంగ్రెస్ కూటమిపై నిప్పులు చెరిగారు ప్రధాని నరేంద్ర మోదీ. హస్తం పార్టీ , లాంతర్ పార్టీ కలిసి బీహార్‌లో అధికారం లోకి వచ్చి రాష్ట్రాన్ని మరోసారి సర్వనాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఆర్జేడీ అంబేద్కర్‌ను అవమానించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఆర్జేడీకాంగ్రెస్ కలిసి బీహార్ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని మండిపడ్డారు. ఆర్జేడీ , కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ ఫోటోను తమ కాళ్ల దగ్గర పెట్టుకున్నారని, కాని అంబేద్కర్ తన హృదయంలో ఉన్నారని అన్నారు. వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు ఈ వేదిక నుంచి పునాది రాయి వేశామని ప్రధాని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టులన్నీ బీహార్‌ను ఉజ్వల భవిష్యత్తు వైపు తీసుకెళ్తాయన్నారు. ఈ ప్రాజెక్టులు ప్రతి సమాజ జీవితాన్ని సులభతరం చేస్తాయి. అలాగే, పేదరికాన్ని తగ్గించవచ్చని, ప్రపంచ బ్యాంకు కూడా భారతదేశానికి అభిమానిగా మారిందని ప్రధాని అన్నారు.వైరల్ అవుతున్న ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ చిత్రంపై ప్రధాని మోదీ తొలిసారిగా స్పందించారు. ఆర్జేడీ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను తన పాదాల వద్ద ఉంచుకుంటుందని ఆయన అన్నారు. మోదీ ఆయనను తన హృదయంలో ఉంచుకుంటారని అన్నారు. బాబాసాహెబ్ అవమానాన్ని బీహార్ సహించదన్నారు. "నేను నిన్ననే విదేశాల నుండి తిరిగి వచ్చాను. ఈ పర్యటన సందర్భంగా చాలా మంది నాయకులతో మాట్లాడాను, అందరు నాయకులు భారతదేశ అభివృద్ధిని చూసి చాలా ఆకట్టుకున్నారు. భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారుతుందని వారు చూస్తున్నారు. ఇందులో బీహార్ చాలా పెద్ద పాత్ర పోషించబోతోంది" అని ప్రధానమంత్రి అన్నారు.కాంగ్రెస్, ఆర్జేడీలను లక్ష్యంగా చేసుకుని ప్రధాని మోదీ ఘాటు విమర్శలు చేశారు. చెయ్యి, లాంతరు వ్యక్తులు కలిసి బీహార్ గౌరవాన్ని దెబ్బతీశారని ప్రధాని అన్నారు. "బీహార్ ప్రజలకు విశ్వాసం కలిగించడానికి వచ్చాను, మేము చాలా చేసి ఉండవచ్చు, చేస్తున్నాము, చేస్తూనే ఉంటాము, కానీ దీని తర్వాత మౌనంగా ఉండే వ్యక్తి మోదీ కాదు. బీహార్ కోసం ఇంకా చాలా చేయాలి. గత 10 సంవత్సరాలలో, బీహార్‌లో 55 వేల కిలోమీటర్ల గ్రామీణ రోడ్లు నిర్మించడం జరిగింది. 1.5 కోట్లకు పైగా ఇళ్లకు విద్యుత్ సరఫరాతోపాటు 1.5 కోట్ల మందికి నీటి కనెక్షన్ ఇవ్వడం జరిగింది" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు."మన దేశం గరీబీ హటావో నినాదాలను చాలాసార్లు విన్నదని ప్రధానమంత్రి అన్నారు. కానీ మీరు మాకు అవకాశం ఇచ్చినప్పుడు, పేదరికాన్ని కూడా తగ్గించవచ్చని ఎన్డీఏ ప్రభుత్వం చూపించింది. గత దశాబ్దంలో, రికార్డు స్థాయిలో 25 కోట్ల మంది భారతీయులు పేదరికాన్ని ఓడించారు. ప్రపంచ బ్యాంకు వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు భారత దేశం సాధించిన ఈ గొప్ప విజయాన్ని ప్రశంసిస్తున్నాయి. కాంగ్రెస్ఆర్జేడీ పాలనలో, పేదలకు ఇళ్ళు రాలేదు. చికిత్స లేదు, విద్య లేదు, విద్యుత్ లేదు, గ్యాస్ కనెక్షన్ లేదు, ఉద్యోగం లేదు. పేదరిక నిర్మూలన కలను వారికి చూపించడం ద్వారా, వారి స్వంత కుటుంబాలు లక్షాధికారులు అయ్యాయి" అని ప్రధాని మోదీ అన్నారు. ఇప్పటివరకు 4 కోట్ల మందికి శాశ్వత గృహాలు లభించాయని ప్రధాని అన్నారు. సివాన్‌లో 1 లక్ష మందికి పైగా శాశ్వత గృహాలు లభించాయని అన్నారు. మా ప్రభుత్వం ఉచిత రేషన్, విద్యుత్, నీటి సౌకర్యాలను కూడా అందిస్తోందని తెలిపారు.ఆర్జేడీకాంగ్రెస్ చర్యలు బీహార్ వ్యతిరేకమని ప్రధాని అన్నారు. ఈ వ్యక్తులు అభివృద్ధి గురించి మాట్లాడినప్పుడల్లా, దుకాణాలు పరిశ్రమలు మూసివేయటం ప్రజలు చూస్తారు, అందుకే వారు బీహార్ యువత హృదయాల్లో ఎప్పటికీ స్థానం సంపాదించుకోలేరన్నారు. "మేము సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని అంటాము, కానీ లాంతర్లు ఉన్నవారు పరివార్ కా సాథ్, పరివార్ కా వికాస్ అని అంటారు " అని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు.

# కవిత ఫోన్ ట్యాపింగ్ జరిగిందా..!?

సిట్ అధికారులు వెల్లడించబోయే పేరులో కవిత పేరు ఉంటుందా!? ఇదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ టాపింగ్ హాట్ టాపిక్ గా మారుతుంది. సిట్ దర్యాప్తులో ఎన్నో పేర్లు బయటికి వస్తున్నాయి. లేఖ లీకేజీ వ్యవహారంపై ఘాటుగా విమర్శలు గుప్పించిన కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కెసిఆర్ కేటీఆర్ కు దగ్గరగా ఉంటూ రాజకీయాలకు దూరంగా ఉంది.





కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎవరినీ నమ్మని కేసీఆర్ తన సొంత కూతురిని కొడుకుని కూడా నమ్మలేక ఇలా ఫోన్ ట్యాంపరింగ్ చేయించార? అన్న అనుమానాలు ఇప్పుడు వాస్తవ రూపంలోకి వస్తున్నాయి... అధికారికంగా తెలవక పోయినప్పటికీ సీట్ అధికారులు ఇవాళ రేపు వెల్లడించబోయే పేర్లలో కచ్చితంగా కవిత పేరు ఉంటుందనే ఊహాగానాలు రాజకీయ ధూమారాన్ని రేపుతున్నాయి.

కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడకుండా రాజకీయాలకు దూరంగానే ఉంటూ కవిత మౌనం వహించింది. తాజాగా సీట్ అధికారులు గోనె ప్రకాష్‌ను విచారణ చేపడుతున్న నేపథ్యంలో ఇప్పటికే గోనె ప్రకాష్ కవిత ఫోన్ కూడా కేసీఆర్ ట్యాపింగ్ చేశాడు అనే ఆరోపణలు ఇప్పుడు నిజం అవుతాయా? సిట్ వెల్లడించబోయే పేర్లలో కవిత పేరు ఉంటుందా? అన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు సొంత నాన్న కేసీఆర్, అన్న కేటీఆర్ కలిసి కవిత ఇంట్లో మాట్లాడుకునే మాటలు కూడా ట్యాపింగ్ జరిగాయా? అన్న వాస్తవాలు బయటికి రావాల్సి ఉంది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ వ్యవహారాలకు దూరంగా ఉన్న కవిత ఆ తర్వాత లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అవడం జైలుకు వెళ్లడం ఇదంతా మనకు తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ వ్యవహారాలకు దూరంగా ఉన్న కవిత ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అప్పటికే ఆవిడకు తెలుసా? అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి.



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

## ఫోన్ టాంపింగ్ వ్యవహారం కవితకు ముందే తెలుసా..!?

కెసిఆర్ ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నప్పుడు ఎమ్మెల్సీగా కలవకుండా కవిత ఉన్నప్పటికీ పార్టీ వ్యవహారాలకు ఆడంబరాలకు పోకుండా కవిత సైలెంట్ గానే ఉండిపోయింది. ఎవ్వరికి అనుమానం రాకుండా తన పని తాను చేసుకోబోతున్న తరుణంలో ఒకసారిగా లిక్కర్ స్కాం బయటికి రావడం, పోలీసులు అరెస్టు చేసి జైల్లో పెట్టడం, చక చక జరిగిపోయాయి. పూర్తిగా లిక్కర్ స్కాం కవిత పైనే రాజకీయ మీడియా దుమారం ఒక వైపే మొగ్గు చూపాయి. సొంత పార్టీ నాయకులే కవిత ఫోన్ లో సాధారణం భాషను ఇంట్లో మాట్లాడుకునే మాటలను టాపింగ్ చేశారా? అన్న అనుమానాలు రాజకీయ దుమారాన్ని కలిగిస్తున్నాయి. అధికారికంగా నిర్ధారణ జరగకపోయినా మీడియా అడిగిన ప్రశ్నలకు అదేం లేదంటూ దాటవేస్తూ పోవడం తప్పించుకోవడమే కాదా..!? కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎవరినీ నమ్మని కేసీఆర్ తన సొంత కూతురిని కొడుకుని కూడా నమ్మలేక ఇలా ఫోన్ ట్యాంపరింగ్ చేయించార? అన్న అనుమానాలు ఇప్పుడు వాస్తవ రూపంలోకి వస్తున్నాయి. అధికారికంగా తెలవక పోయినప్పటికీ సీట్ అధికారులు ఇవాళ రేపు వెల్లడించబోయే పేర్లలో కచ్చితంగా



కవిత పేరు ఉంటుందనే ఊహాగానాలు రాజకీయ ధూమారాన్ని రేపుతున్నాయి. ఇంకోవైపు షర్మిల ఫోన్ కూడా టాపింగ్ జరిగిందంటూ వస్తున్న రాజకీయ చురకలు అవి కూడా నిజమయ్యే లాగున కనిపిస్తోంది.. ఏది ఏమైనా ఇది నిజ నిర్ధారణ కాకపోయినప్పటికీ త్వరలో సీట్ అధికారులు వెల్లడించబోయే పేర్లలో కచ్చితంగా షర్మిల కవిత పేరు ఉంటుందని ఇప్పటికే గోనే ప్రకాష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. విచారించి త్వరలో ఆ పేర్లను ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. లేక లీకేజీ వ్యవహారం ఒకవైపు ఉంటే ఇంకో వైపు సొంత నాన్నే నా ఫోన్ టాపింగ్ చేస్తాడా అన్న మాటను జీర్ణించుకోలేకపోతుందట కవిత... ఇది నిజమేనా అని మీడియా అడిగిన ప్రశ్నలకు... అదేం లేదంటూ దాటా వేస్తూ పోవడం అన్ని ముందే తెలుసు కవితకు అన్నట్టుగా అనిపిస్తుంది. అధికారం కోల్పోయిన తర్వాత కెసిఆర్ ఒక ఒంటరిగానే ఫామ్ హౌస్ లో కూర్చోవడం అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులన్నీ ఒక్కొక్కటి బయటికి వస్తున్నాడు అందులో ఫోన్ టాంపింగ్ వ్యవహారం ఇంకా రసవత్తంగా మారుతుండడం రాజకీయ వర్గంలో ధర్మారాన్ని రేపుతున్నాయి.

## పోలీసులు కఠినంగా వ్యవహరించాలి

జగన్ ఓదార్పు పర్యటనలో వైసీపీ నేతలు సృష్టించిన హడావుడి అంతా ఇంతా కాదు. 2029లో తాము అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరికేస్తామంటూ పుష్ప డైలాగులతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమయ్యారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ ఘాటుగా స్పందించారు. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి..వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని అన్నారు. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. ఎవరైనా చట్ట ప్రకారం నియమనిబంధనలను పాటించేలా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా స్పందించారు. కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించదని.. కచ్చితంగా అలాంటివారిపై రౌడీ షీట్లు తెరిచి అసాంఘిక శక్తులను అదుపు చేస్తామని అన్నారు. అశాంతిని, అభద్రతను కలిగించేవారికి మద్దతుగా అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడుతున్నవారి పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారిని ఓ కంట కనిపెట్టాలని పోలీసులను ఆదేశించారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయకపోగా.. వారిని సమర్థించేలా మాట్లాడేవారి నేరమయ ఆలోచనలను చేసేవారిని ప్రజలంతా గమనించాలి కోరారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోకూడదని పేర్కొన్నారు.

## యోగాంధ్రలో మోదీ

దాదాపు 3 లక్షల మంది యోగాసనాలు వేస్తారు. వరల్డ్ రికార్డులతో పాటు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కూడా ఈ వేడుకకు చోటు దక్కనుంది. ఇక 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంకు సంబంధించి మినిట్‌టూమినిట్ లైవ్ అప్‌డేట్స్ మీకోసం. ఒడిషా అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని పూరీ బీచ్‌లో సైకత శిల్పాన్ని చేసిన సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్. విశాఖలో ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం రాత్రి విశాఖకు చేరుకున్న ప్రధాని మోదీ. స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో యోగాసనాలు వేయనున్న దాదాపు 3 లక్షల మంది ప్రజలు. విశాఖలోని ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు మొత్తం 26 కిలోమీటర్లు యోగా కారిడార్. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సర్వాంగ సుందరంగా ముస్తాబైన విశాఖపట్నం. నేడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖపట్నంలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనన్నున్న ప్రధాని మోదీ.

## కొట్లాడితే ఏమొస్తుంది..

పెట్టుకోవడం కాదు.. చర్చలే తమకు మొదటి ప్రాధాన్యత అంటున్నారు. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తానే ఆహ్వానిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్క రోజు కాదు.. అవసరమైతే 4 రోజులైనా కూర్చొని చర్చించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. చర్చలపై విమర్శలు వచ్చినా పట్టించుకోనంటున్నారు. జూన్ 23న కేబినెట్ సమావేశం తరువాత ఏపీని చర్చలకు పిలుస్తామంటున్నారు. ఏపీతో వివాదాలు కోరుకోవడం లేదు. అలాగని ఎవరి కోసమో తమ హక్కులను వదులుకునేది లేదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. బనకచర్లపై కేంద్రాన్ని సంప్రదించక ముందే తెలంగాణతో ఏపీ చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేదే కాదన్నారు. ఏపీ ప్రభుత్వ వైఖరి బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారిందన్నారు. చర్చల ద్వారానే నీటి వివాదాల పరిష్కారమవుతాయన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రుల స్థాయిలో చాలా అంశాలపై చర్చించామన్నారు. నీళ్ల పంచాయితీపై జూలై 6, 7 తేదీల్లో మళ్లీ ఢిల్లీకి వెళ్తానని రేవంత్ అన్నారు. ఇక బీఆర్ఎస్‌పైనా విమర్శలు గుప్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల్లో గెలుపు కోసం గోదావరి నీటిపై రాజకీయం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. అధికారం పోయిన అసహనంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కాళేశ్వరానికి సంబంధం లేదన్నారు. తెలంగాణకు కేసీఆర్, హరీష్‌రావు అన్యాయం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.2 లక్షల కోట్లు కావాలన్నారు రేవంత్. ఇప్పటి వరకు రూ.98వేల 902 కోట్ల బిల్లులు చెల్లించామని.. ఇంకా బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

## రెండు గిన్నిస్ రికార్డులు

ప్రధాని మోదీ యోగాసనాలు వేసే వేదికను SPG తమ ఆధీనంలోకి తీసుకుంది. వేదిక మొత్తం నిఘా నీడలో ఉండే ఏర్పాటుల చేశారు. ఎక్కడైనా చిన్న అనుమానం ఉన్న.. ట్రాఫిక్ జామ్ అయినా.. కమాండ్ కంట్రోల్ నుంచి ఉన్నతాధికారులకు క్షణాల్లో సమాచారం అందేలా ఏర్పాట్లు చేసుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

జయభేరి, ఉప్పల్ :

మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజక వర్గంలోని హబ్సిగూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది. జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను, ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.



ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ ను బెదిరించిన వ్యక్తిపై కేసు

జయభేరి, మేడిపల్లి, జూన్ 20 :

విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ ను బెదిరించడంతో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి తెలిపారు. వివరాలలోకి వెళ్ళితే మేడిపల్లి మండల న్యూస్ తెలంగాణ దినపత్రిక జర్నలిస్టు విధి నిర్వహణలో భాగంగా అక్రమ నిర్మాణంపై కథనం వ్రాయడంతో బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీకి చెందిన దయ్యాల మహేష్ అను వ్యక్తి జర్నలిస్ట్ ఇంటికి వెళ్ళి నువ్వు నా ఇంటిపై కథనం ఎలా వ్రాశావని,నీ అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడంతో ఆ వ్యక్తిపై విచారణ జరిపి 351(2), 351 బిఎన్ఎస్ సెక్షన్ల కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## విద్యార్థులకు అండగా ఎస్ఎఫ్ఐ

- విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తాం
- రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్



జయభేరి, షాద్ నగర్, జూన్ 20 :

విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాటాలు చేస్తుందని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ షాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్టి బాలుర వసతి గృహాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. విద్యార్థుల పాత్ర సమాజంలో చాలా ముఖ్యమైనదని విద్య వల్ల పేదరికాన్ని రూపుమాపవచ్చనీ ఉన్నతమైన విద్యను అభ్యసించినప్పుడు విద్యార్థులు కుటుంబ సభ్యులకు భారం కాకుండా తమ కాళ్లపై తాము నిలబడతారని సమాజంలో విజ్ఞాన వంతులుగా రాణిస్తారని అన్నారు. విద్యని అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థికి ఏ సమస్య ఉన్న ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అలాగే హాస్టల్ లలో విద్యార్థులు ఎటువంటి సమస్యలున్న ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకురావాలని అన్నారు. హాస్టల్ లలో ఉండే విద్యార్థులకు సౌకర్యాలు సరిగ్గా లేకపోయినా ఆహార నాణ్యత లోపించిన ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకురవాలి అని విద్యార్థులు మానసిక ఒత్తికిడి లోనుకకూడదు అలాగే భద్రత విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే ఎస్ఎఫ్ఐ దృష్టికి తీసుకురావాలని ఇంతటి సమస్యనైనా తాము పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జి. శివ శంకర్, అదిల్, హాస్టల్ వార్డెన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూనియన్ డే వేడుకలు

జయభేరి, దేవరకొండ :




దేవరకొండ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖ నందు యూనియన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ OBC వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు NVT, CM ఫణిదర్ కామ్రేడ్స్ తో కలిసి యూనియన్ ఫ్లాగ్ ఆవిష్కరించి, వై తారక్ నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం స్కూలు విద్యార్థులకు 80 మందికి స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా NVT మాట్లాడుతూ ఎంతోమంది యూనియన్ నాయకుల త్యాగఫలమే ఈరోజు మనము మన హక్కులని సాధించుకుంటున్నామని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఉన్నత స్థాయికి చేర్చిన మహా నాయకుడు చిరస్మరణీయుడు యూనియన్ ఒక బుక్ ఆఫ్ ఇన్స్ట్రక్షన్స్ ఏర్పాటు చేసిన అమరజీవి అన్న తారక్ నాథ్ అన్న గారికి ఇవే మా నివాళులు. నేటి తరం నాయకులు వాటినీ అనుసరిస్తే చాలు మన యూనియన్ ఎప్పుడు ఉన్నత స్థాయిలో ఉంటుంది ముందుకు వెళుతుంది అని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో N పాండు నాయక్,N వెంకటరామ్, చరణ్, శ్రీనివాస్, గోపాలకృష్ణ, శాంతా నాయక్, సాయి కిషోర్, శ్రీనయ్య ,వెంకన్న, మనిషా, స్వాతి ,నీరజ, ఖాజా, వెంకట్ ,పవన్ నాయుడు, జయప్రకాష్, సాయి, అనుదీప్, బాలస్వామి, కుమార్, సురేష్, చంద్రబాబు, KVM, వెంకట్ , కోటేశ్వరరావు, చక్రపాణి, శ్రీకాంత్, రాజకుమార్, కలమ్మ, ప్రవీణ్, దేవరకొండ, చింతపల్లి, మల్లెపల్లి, నాంపల్లి, గుడిపల్లి, చెరుకుపల్లి ,పులిచెర్ల శాఖల కామ్రేడ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

జయభేరి, కోదాడ :



అనంతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర భారీ నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పండుగ వాతావరణంలో కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలను అని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని,ప్రజలకు మరింత సేవలందించాలని,భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.నిత్యం అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా పేదల కోసం నిరంతరం పనిచేస్తున్న మంత్రి ఉత్తమ్ నిండు నూరేళ్లు జీవించాలని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాస, సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి నెల్లూరు వెంకటప్పయ్య,ఉపాధ్యక్షులు కృష్ణ నాయక్,నాయకులు దేగ కొండయ్య,ఈదుల కృష్ణయ్య,మండల యూత్ అధ్యక్షులు మాగి నరేష్,షేక్ దస్తగిరి,జ్ఞానేందర్ రెడ్డి, హరిబాబు, మట్టపల్లి రామకోటయ్య, మట్టపల్లి నరేష్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ,గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

జయభేరి, ఎల్బీనగర్ :



బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించిన వికసిత్ భారత్ 2047 కార్యక్రమ కార్యాచరణ కార్యక్రమానికి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సామ రంగారెడ్డి, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, డివిజన్ ప్రభారి నందికొండ గీతారెడ్డి, వికసిత్ సంకల్ప సభ డివిజన్ ప్రభారి రుద్రాల శంకర్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాలు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పాలన, వికసిత్ భారత్ అమృత కాలం పేదల సంక్షేమ మార్గంలో సేవా సుపరిపాలనలో జరిగిన అభివృద్ధి దౌత్య రంగాలలో సాధించిన ఘన విజయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని, మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి, మన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఈ ఆదివారం ఉదయం 10:00 గంటలకు ఇంపీరియల్ గార్డెన్స్ సికింద్రాబాద్ లో నిర్వహించనున్న సంకల్ప సభ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం డివిజన్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని సభ్యులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

జయభేరి, ఉప్పల్ :

ఖైరతాబాద్ లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి గారిని కలిసి చర్లపల్లి డివిజన్ పరిధిలోని మోడీ విస్టా లో ప్రధాన సమస్య వాటర్ బిల్ అధికంగా వస్తుంది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎండీ అశోక్ రెడ్డిని కలిసి వాటర్ బిల్ అధికంగా వస్తుంది అని దానికి తోడు ఇంట్రెస్ట్ కూడా వేయడంతో Rs 7,45,240 /రూపాయలు వచ్చింది అని తెలియజేయగా వెంటనే స్పందించిన ఎండీ సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, మోడీ విస్టా మాజీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి , వీర బ్రమ్మాచారి, కృష్ణ రావు, నర్ర వీర భద్ర రావు, భాస్కర్, భరణీ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల



జయభేరి, ఉప్పల్ :

చిల్కానగర్ డివిజన్ లోని న్యూ రాంనగర్ కాలనీలో బీరప్ప గడ్డలు ప్రశాంత్ నగర్ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయలతో స్టార్మ్ వాటర్ డ్రీమ్ పైప్లైన్ పనులకు, కావేరి నగర్ కల్వర్టు వద్ద చిల్కానగర్ ఉప్పల్ ప్రధాన రహదారి లో 16.5 లక్షల రూపాయల వ్యయంతో బాక్స్ డ్రైన్ పనులకు, అదేవిధంగా కావేరి నగర్ కల్వర్టు వద్ద ఇరువైపులా 7 లక్షల రూపాయల వ్యయంతో చైన్ లింకు ఫెన్సింగ్కు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, రాగిడి లక్ష్మారెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాన్స్టెన్సీ ఇంచార్జ్ విచ్చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ ని అన్ని హంగులతో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, డివిజన్ నీ ఒక ప్రణాళిక అబద్ధంగా సీవరేజ్ పైప్ లైన్లు లతో , స్టార్మ్ వాటర్ డ్రీమ్ పైప్ లైన్లు లతో, బాక్స్ డ్రైన్ లతో, మంచినీళ్ల పైపులైన్లు తదానంతరం సిసి రోడ్లతో అన్ని ప్రాంతాలను అటు బస్తీలు, కాలనీలను సమానంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొనియాడారు. చిల్కానగర్ డివిజన్ ని నియోజకవర్గం లోనే ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ హరి లాల్, DE వినీల్ గౌడ్, AE రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిరెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బస్తివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ

- నిరుపేదలకు అండగా ప్రభుత్వ పథకాలు



జయభేరి, గజ్వేల్, జూన్ 20:

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలందరికీ చేయూతను అందిస్తున్నాయని వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుతాడి శ్రీనివాస్, వాజిద్ పాషా అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ లో జరిగిన కార్యక్రమంలో ములుగు గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల పథకానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడిగ్ అందజేత..



జయభేరి, మార్కుక్, జూన్ 20 :

మర్కూక్ మండలం గ్రామానికి చెందిన మొదటి విడుత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి అయినా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లు తెలంగాణ రాష్ట ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్ ,గ్రామ కార్యదర్శి,పద్మ నర్సింలు,గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్ ,ఉపాధ్యక్షుడు మలేష్ ,కిషన్,లక్ష్మణ్, నాగరాజు ,స్వామి,బాలకిషన్, మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సాక్ష్యం చెప్పడానికి రండి



✍ జయభేరి, హైదరాబాద్, జూన్ 20:


తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరింత విస్తరిస్తోంది. ఇది ఒకరిద్దరికే పరిమితం కాకుండా తెలుగు రాష్ట్రాల్లో కీలక నేతలంతా ఈ సర్వైలెన్స్‌లోకి వచ్చేశారా అనే అనుమానం కలుగుతోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ సన్నిహితులు, సిబ్బంది ఫోన్లు ట్యాప్ అయినట్టు అధికారులు గుర్తించారట. ఇప్పుడు ఆ దిశగా దర్యాప్తు టర్న్ అవుతున్నట్టు తెలుస్తోంది. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు సంబంధించిన వారి ఫోన్లు ట్యాప్ అయ్యాయాలేదా అనే విషయాన్ని గుర్తించేందుకు కరీంనగర్ బీజేపీ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావును సిట్ అధికారులు పిలిచారు. గతంలో జరిగిన ఘటనలు వివరించాలని ఆదేశించారు. ఇప్పుడు ఆయన చెప్పే సాక్ష్యం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకెళ్లనున్నారు.

బండి సంజయ్‌కు ప్రవీణ్‌రావు చాలా సన్నిహితుడు. టెన్త్‌పేపర్ లీక్, భైంసా అల్లర్లు, ఇతర కార్యక్రమాల్లో బండి సంజయ్‌తోపాటు ప్రవీణ్‌రావు పాల్గొన్నారు. ఎప్పుడూ వెన్నంటి ఉండే ప్రవీణ్‌రావు ఫోన్‌ను అప్పట్లో ట్యాప్ చేసినట్టు అధికారులు తేల్చారు. ఇప్పుడు వాటిపై నిగ్గు తేల్చే పనిలో ఉన్నారు. అందుకే ఆయనకు నోటీసులు పంపించి విచారణకు పిలుస్తున్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొందరు కాంగ్రెస్ నాయకులు సిట్ ముందు హాజరై తమ ఫోన్‌లు ట్యాప్ అయినట్టు వాంగ్మూలం ఇస్తున్నారు. అందుకు సాక్ష్యాలను కూడా సిట్ అధికారులు అందజేస్తున్నారు. ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ హాజరై సిట్‌కు స్టేట్మెంట్ ఇచ్చారు. ఇప్పుడు చెన్నూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ లీడర్లు సిట్ విచారణకు హాజరయ్యారు.

సాక్షులుగా స్టేట్మెంట్‌లు ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు రామకృష్ణాపూర్ కాంగ్రెస్ నాయకుడు, తవక్కల్ విద్య సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్, మందమర్రి కాంగ్రెస్ నాయకుడు ఎండీ ముజాహిద్ హాజరయ్యారు. గత ప్రభుత్వం హయాంలో చాలా ఇబ్బంది పడ్డట్టు చెప్పారు. బాల్క సుమన్ లాంటి వారు హింసించారని ఆరోపించారు. వివేక్‌కు మద్దతుగా ఉన్నందుకు ఫోన్‌లు ట్యాప్ చేసి బెదిరింపులకు పాల్పడినట్టు వివరించారు. పోలీసులు, కీలక నేతలు భయపెట్టారని అన్నారు. తమ ఫోన్ ట్యాప్ అయిన సంగతి సిట్ అధికారులు చెప్పే వరకు తెలియదని తర్వాత నాటి సంగతులు గుర్తుకు వచ్చాయని అన్నారు. దాదాపు ఆరు నెలల పాటు తమను వెంటాడినట్టు చెప్పుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావును కూడా సిట్ అధికారులు పిలిచి విచారించారు. సాక్షిగా వాంగ్మూలం తీసుకున్నారు. ఈ ఉదయం 10.30కి ఆయన తన స్టేట్మెంట్ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలోనే ఫోన్ ట్యాపింగ్ కుట్ర జరిగిందని ఆరోపించారు. అధికారులు కీలకమైన వ్యక్తుల ఫోన్‌లు ట్యాప్ చేసి సమాచారాన్ని కేసీఆర్, సంతోష్‌కు చేర్చేవారని అన్నారు. ఇలా చేయడం వల్లే ఓటుకు నోటుఅంశం వెలుగు చూసిందని తెలిపారు. కవిత, పైలెట్ రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు లాంటి వాళ్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని విమర్శించారు. రాజకీయ నాయకులతోపాటు సినిమా, బిజినెస్ వాళ్ల ఫోన్‌లు కూడా ట్యాపప్ చేశారని ఆరోపించారు.

**సుప్రీం కోర్టుకు సిట్**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తవ్వే కొద్దీ కొత్తకొత్త విషయాలు... విచారణ లోతుకు వెళ్లే కొద్దీ సరికొత్త అంశాలు వెలుగులోకొస్తున్నాయి. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావును ఇప్పటికే మూడుసార్లు ప్రశ్నించిన అధికారులు...ఆయన నుంచి సరైన సమాధానం లేకపోవడంతో ఇవాళ నాలుగోసారి కూడా విచారించారు. పదుల సంఖ్యలో ప్రశ్నలు సంధించారు. అయితే ప్రభాకర్‌రావు వ్యవహారంలో సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు సిట్ సిద్ధమవుతోంది. ప్రభాకర్‌రావుకు రిలీఫ్ రద్దు చేయాలని న్యాయస్థానాన్ని కోరనుంది. మరోవైపు కస్టోడియల్ విచారణ కోసం నాంపల్లి కోర్టులోనూ పిటిషన్ వేసే అవకాశం కనిపిస్తోంది.ట్యాపింగ్ కేసులో నిన్నటికి నిన్న సస్పెండెడ్ డీఎస్పీ ప్రణీత్‌రావునూ విచారించారు అధికారులు. ఎన్నికల ముందు ఎస్ఐబీలో స్పెషల్ ఆపరేషన్ టార్గెట్‌ను ప్రణీత్ రావు లీడ్ చేయడంతో పాటు రాజకీయ నేతలు, ప్రముఖుల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు గుర్తించిన అధికారులు... పలు ఆధారాలను ఆయన ముందుంచి ప్రశ్నించారు. అయితే ప్రణీత్‌రావు పలు కీలక డాక్యుమెంట్లు అధికారులకు సమర్పించినట్లు తెలుస్తోంది. మరోవైపు బాధితుల వాగ్మూలాలను రికార్డ్ చేస్తున్నారు అధికారులు. ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు మరో 20మంది వరకు సాక్షులు తమ వాంగ్మూలాలను ఇచ్చారు. మొత్తంగా... అమెరికా నుంచి ప్రభాకర్‌రావు వచ్చాక స్పీడ్ పెంచిన సిట్ అధికారులు... ఎలా ముందుకెళ్తారు అన్నది ఆసక్తికరంగా మారింది.



## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు

✍ జయభేరి, గజ్వేల్, జూన్ 20 :

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలందరికీ చేయూతను అందిస్తున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు, కొండల్ రెడ్డి, శ్రీరామ్ నర్సింలు, సాయి , గణేష్ లు అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ లో జరిగిన కార్యక్రమంలో వర్గల్ మండలం తుంకి కాల్స గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల పథకానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఘనంగా చెప్యాల రాజేశ్వర్ రావు జన్మదిన వేడుకలు

- జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం, మొక్కలు నాటే కార్యక్రమం




✍ జయభేరి, గజ్వేల్, జూన్ 20 :

బిఆర్ఎస్ నాయకుడు సిద్దిపేట జిల్లా గ్రీన్ ఇండియా చాలెంజ్ అధ్యక్షులు చెప్యాల రాజేశ్వర్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో హరిత సేన సభ్యుల ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో మొక్కలు నాటి అనంతరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు, సినీ హీరో అనిల్ మొగిలి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు చెట్లు దోహదపడతాయని. ప్రతి ఒక్కరూ,మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు, ఈ సందర్భంగా చెప్యాల రాజేశ్వర్ అభిమానులు బారీ గజమాల తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు



✍ జయభేరి, గజ్వేల్, జూన్ 20 :

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ నాయకులు అదాసు మహేందర్, వినోద్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ బాగానోళ్ల విజయ మోహన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆంక్షరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు కు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందుతాయని వారు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



✍ జయభేరి, తుర్కపల్లి, జూన్ 20 :

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి చంద్రమౌళి ఇటీవల మృతి చెందడంతో ఆయనతో చదువుకున్న 1987 88 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ మెంట్స్ శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 14 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలుగుల రమణ, పత్తిపాటి రమణకర్, చిక్క రాజు, తోట నాగేశ్వర్, జైని రాజేశ్వర్, కుక్కుటం వెంకటేశం, గుజ్జ మనోహర్, జిల్లా శ్రీనివాస్, కొక్కొండ నరేందర్ ,ఎండి ముస్తఫా, ఎండి ఇబ్రహీం ,నీలం రవీందర్, సింగం వెంకటేశం, పసునూరి విజయ్ కుమార్, పలుగుల అమరేందర్, బాలమణి ,శోభారాణి, పద్మ, అన్నపూర్ణ ,ఎండి మహిభూషణ్ బండారి యాదగిరి, అశోక్ పాల్గొన్నారు.

# బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లు, టై బెల్ట్ అమ్మకాలు
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

✍ జయభేరి, దేవరకొండ :



దేవరకొండ బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు, టై బెల్ట్ లు అమ్ముతూ పేద విద్యార్థులను దోచుకుంటున్నారని ఆరోపించారు.అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, జామీర్ బాబా, పేట అభి, అంజి, వెంకటేష్, మహేష్,రవి,తదితరులు పాల్గొన్నారు.




## పెన్షనర్స్ భవన్ దేవరకొండ నందు పుట్టినరోజు వేడుకలు

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం దేవరకొండ యందు సభ్యుల పుట్టినరోజు వేడుకలు నిర్వహించి వారిని ఆనందపరచడమే లక్షముగా జరుపుతున్నామని కార్యదర్శి అంకం చంద్రమౌళి అన్నారు. ముసిని వీరయ్య కార్యవర్గం సభ్యులు 68వ పుట్టినరోజు వేడుక సంఘం కార్యవర్గం, సభ్యులు, కుటుంబ సభ్యులు సమక్షంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ నా పుట్టినరోజు ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇస్సాక్, కార్యవర్గ సభ్యులు, సభ్యులు తదితరులు పాలుగొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

- పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

✍ జయభేరి, మేడ్చల్ :



ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని గుండ్లపోచంపల్లి మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం బీజేపీ నాయకులు మల్లికార్జున్ ముదిరాజ్, సాకరబోయిన వెంకటేష్ ముదిరాజ్ పుట్టిన రోజు సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల ఆక్సిజన ఉత్పత్తి చేయడం, వాతావరణ నియంత్రించడం, నేల కాలుష్యాన్ని తగ్గించడం, వన్య ప్రాణులకు ఆశ్రయం కల్పించడం, భూమిని సారవంతంగా ఉంచడం వంటి ప్రయోజనాలు ఉన్నాయన్నారు. మొక్కలు ఆహారం, మందులను కూడా అందిస్తాయన్నారు. మొక్కలను నాటి పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, విశ్వ ప్రసాద్, సూర్య రత్న, జ్యోతి, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



✍ జయభేరి, తుర్కపల్లి, జూన్ 20 :

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి చంద్రమౌళి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షురాలు బొరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం అందజేశారు .ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ కుటిల నాయకుల నాటకాలు చెల్లవు

✍ జయభేరి, ఎల్బీనగర్ :



మన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ నందు జరుగుతున్న BT రోడ్డు పునరుద్ధరణ పనులను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో కలిసి పర్యవేక్షించడం జరిగింది. సహారా ఎస్టేట్స్ ఒక గేటెడ్ కమ్యూనిటీ కావడం వల్ల GHMC ఫండ్స్ తో రోడ్లు వేసే వెసలుబాటు లేకపోవడంతో, మన ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని, అధికారులతో మాట్లాడి, GHMC ఫండ్స్ వీటికి కూడా ఉపయోగించేలా ఒప్పించి ఈ కార్యక్రమాన్ని చేయించడం ఎంతో గొప్ప విషయం. అసాధ్యం అని ఎంతో మంది చేతులు దులుపుకున్న పనులను, సుసాధ్యం చేసి చూపించడం కేవలం మన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికే సాధ్యం అని మరొక్కసారి ఆయన నిరూపించుకున్నారు.

ఆయన కృషిని, ప్రణాళికలను, అభివృద్ధిని, వేరే పార్టీ వారు తమ ఖాతాలోకి వేసుకోవాలి అనుకుంటున్నారు. సుధీర్ రెడ్డి నిజాయితీ ముందు ఈ కుటిల నాయకుల నాటకాలు చెల్లవని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, నిత్యం అసత్యాలతో పబ్బం గడుపుకునే ఈ కుటిల నాయకులకు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, సహారా ఎస్టేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, కాలనీ వాసులు, యువత పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టు వరద నీటితో జలకళ

✍ జయభేరి, మహబూబ్ నగర్, జూన్ 20 :

ఉమ్మడి పాలమూరు జిల్లాకు వర ప్రదాయినిగా ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వరద నీటితో జలకళ సంతరించుకుంది. కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తుండడంతో కృష్ణానదికి వరదలు వస్తున్నాయి. ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాములు నిండడంతో అక్కడి నుంచి జూరాలకు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టులో భారీగా వరద నీరు చేరడంతో అధికారులు 10 గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు వదిలారు.



# ఆడపులికి క్లీంకార పేరు..


## నెహ్రూ జూ పార్క్ బృందానికి థాంక్స్ చెప్పిన ఉపాసన

మెగా కోడలు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ బృందానికి ధన్యవాదాలు తెలిపింది. జూలో ఉన్న ఒక ఆడపులికి తన కూతురి పేరు క్లీంకార అని పెట్టిన సందర్భంగా తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రత్యేక పోస్ట్ పెట్టింది. ఒక సంవత్సరం క్రితం, అది కేవలం ఒక చిన్న పులి పిల్ల. కానీ ఈ రోజు అల్లరి చేసే ఆడపులిగా మారింది. నా కూతురు క్లీంకార పేరునే ఈ పులి కి పెట్టడం చాలా సంతోషంగా ఉంది. ఈ విధంగా ప్రేమాభిమానాలు చూపించిన నెహ్రూ జూలాజికల్ పార్క్ బృందానికి ధన్యవాదాలు. వన్యప్రాణులు అడవిలోనే ఉంటాయని మనం నమ్ముతుంటాం. అదేవిధంగా జంతువులను సంరక్షించే ప్రయత్నాలను సైతం మద్దతు తెలుపుతుంటాం. అని ఉపాసన రాసుకోచ్చింది. అనంతరం ఇద్దరు క్లీంకారలతో కలిసి దిగిన ఫొటోను ఉపాసన పంచుకుంది. నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని పులి పిల్లలను గురువారం ఉపాసన కొణిదెల దత్తత తీసుకుంది. తన కుమార్తె క్లీంకారతో కలిసి జూను సందర్శించిన ఆమె, అక్కడ వివిధ జంతువుల ఎన్‌క్లోజర్లను వీక్షించారు. అనంతరం జూపార్క్ డైరెక్టర్ డా. సునీల్ ఎస్. హిరేమత్‌ను కలిసి పులి పిల్లలను దత్తత తీసుకుంటున్నట్లు తెలియజేశారు. వాటి పోషణకు అవసరమైన నిధులను చెక్కు రూపంలో జూపార్క్ డైరెక్టర్‌కు అందజేశారు.

# సూర్య కరుప్పు



సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నారు తమిళ స్టార్ హీరో సూర్య. అందుకోసం కథల ఎంపిక విషయంలో జాగ్రత్తగా ముందుకెళ్తున్నారు సూర్య. తెలుగు డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య హీరోగా సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న చిత్రం ఇటీవలే సెట్స్ మీదకు వెళ్లింది. దీనికంటే ముందుగా ఆయన 'కరుప్పు' అనే సినిమా చేస్తున్నారు. ప్యాచ్‌వర్క్ మినహా ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందుతున్న ఈ సినిమాకు తమిళ కమెడియన్ ఆర్జే బాలాజీ దర్శకుడు. ఆర్జే బాలాజీ పుట్టిన రోజు సందర్భంగా అతనికి శుభాకాంక్షలు తెలియజేస్తూ టైటిల్ పోస్టర్‌ని మేకర్స్ శుక్రవారం విడుదల చేశారు. అమ్మవారి నేపథ్యంలో కత్తి పట్టి ఫెరోషియస్ లుక్‌లో ఉన్న సూర్యను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. సూర్య 45వ చిత్రంగా ఈ సినిమా రూపొందుతున్నది. త్రిష కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సాయి అభ్యంకర్, నిర్మాతలు: ప్రకాష్‌బాబు, ఎస్. ఆర్.ప్రభు, నిర్మాణం: డ్రీమ్ వారియర్ పిక్చర్స్



# ఇండస్ట్రీలోనే హాయ్యేస్ట్ రెమ్యునరేషన్..

16 సంవత్సరాల వయసులో టీవీ ప్రపంచంలో తన ప్రయాణాన్ని ప్రారంభించింది శ్వేతా తివారీ. మొదట్లో చిన్న చిన్న పాత్రలు పోషించింది. 1999లో దూరదర్శన్ సీరియల్ కలీరేన్ ద్వారా వినోద పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కసౌతి జిందగీ కే తో స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. శ్వేత 18 సంవత్సరాల వయసులో 1998లో రాజా చౌదరిని వివాహం చేసుకుంది. 20 ఏళ్ల వయసులోనే తల్లి అయ్యింది. ఈ దంపతులకు పాప పాలక్ తివారీ జన్మించింది. కానీ వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత తన తోటి నటుడు అభినవ్ కోహ్లీని వివాహం చేసుకుంది. వీరికి బాబు జన్మించాడు. కానీ ఈ బంధం సైతం ఎక్కువ రోజులు నిలవలేదు. తన భర్త తనను వేధిస్తున్నాడని కోర్టును ఆశ్రయించింది. దీంతో వీరికి కోర్టు విడాకులు మంజూరు చేసింది. ప్రస్తుతం శ్వేతా తివారీ బుల్లితెరపై టాప్ హీరోయిన్. అంతేకాకుండా టీవీ పరిశ్రమలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటి.

# ఆ బాధను తట్టుకోలేకపోయా..



ప్రస్తుతం సినీరంగంలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకున్న ఆమె.. ఇప్పుడు వైవిధ్యమైన పాత్రలు.. కంటెంట్ బలంగా ఉన్న చిత్రాలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ఓ ఓ ఇమేజ్ సంపాదించుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన జీవితంలో లవ్, ఫెయిల్యూర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ అనన్య నాగళ్ల. కెరీర్ పరంగా ఒడిదుడుకులు, సవాళ్లను స్వీకరించడం అలవాటు చేసుకున్నానని.. ప్రశంసలతోపాటు విమర్శలను సైతం తట్టుకున్నానని అన్నారు. కానీ జీవితంలో ప్రేమలో విఫలమైనప్పుడు మాత్రం ఎంతో బాధపడ్డానని.. ఆ బాధను తట్టుకోలేకపోయానని అన్నారు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కొంతకాలానికే బ్రేకప్ జరిగిందని.. రెండేళ్లపాటు ఆ బాధను అనుభవించానని.. కానీ ఆ బాధను చేసేపనిపై మాత్రం పడనీయలేదని అన్నారు. రాత్రంతా ఏడ్చేసి ఉదయాన్నే జిమ్ కు వెళ్లిపోయేదాన్ని అని.. కారవన్ లో ఏడ్చేసి ఆ తర్వాత ఏం జరగనట్లు బయటకు వచ్చేదాన్ని అంటూ చెప్పుకొచ్చారు. తన లవ్, బ్రేకప్ గురించి ఇంట్లో వాళ్లకు తెలియదని.. కేవలం తన స్నేహితులకు మాత్రమే తెలుసనని అన్నారు. బాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఓ ప్రాజెక్ట్ చేస్తున్నానని అన్నారు. ఆ సినిమా కథానాయికకు ప్రాధాన్యమున్న ప్రాజెక్ట్ అని అన్నారు. అనన్య నాగళ్ల తెలుగులో మల్లేశం సినిమాతో తెరంగేట్రం చేశారు. 2018లో విడుదలైన ఈసినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత వకీల్ సాబ్ సినిమాతో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత తెలుగులో శాకుంతలం, తంత్ర, డార్లింగ్ ఇలా విభిన్నమైన కథ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇటీవల పొట్టేల్ సినిమాలో నటనకుగానూ గద్దర్ స్పెషల్ జ్యూరీ అవార్డ్ అందుకుంది.

# హరిహర వీరమల్లు కొత్త రిలీజ్ డేట్..




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉన్నారు. కాని ఈ మూవీ వాయిదాల మీద వాయిదాలు పడుతుంది. ఇప్పటివరకు దాదాపు 13 సార్లు విడుదల వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు జూలై 24న థియేటర్లలో సందడి చేయనుంది. తాజాగా మేకర్స్ పోస్టర్ విడుదల చేస్తూ హరిహర వీరమల్లు చిత్ర రిలీజ్ డేట్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. జూన్ 12న రావల్సి ఉన్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి కాకపోవడం వలన వాయిదా పడింది. మరి జూలై 24న తప్పక తీసుకొస్తామని చెబుతుండగా, అదే సమయంలో విజయ్ దేవరకొండ నటించిన కింగ్ డమ్ రిలీజ్ కాబోతుందట.

కింగ్‌డమ్ మూవీ కూడా పలు మార్లు వాయిదా పడింది. జులై 4న విడుదల చేయాలని ప్రకటించారు. కానీ ఆ డేట్ కి రావడం లేదని, జులై 25న చిత్రాన్ని విడుదల చేయాలని అనుకుంటున్నారట. మరి ఇదే జరిగితే రెండు సినిమాల మధ్య గట్టి పోటీ ఉంటుంది. లేదంటే కింగ్‌డమ్ చిత్రాన్ని ఏమైన వాయిదా వేస్తారా అన్నది చూడాలి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన 'హరిహర వీరమల్లు'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రాన్ని క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. పీరియాడిక్ నేపథ్యంలో అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మితమైన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత ఏ.ఎం. రత్నం నిర్మిస్తున్నారు. చాలా కాలం క్రితమే సినిమా షూటింగ్ ముగించుకున్న ఈ సినిమా విడుదల తేదీపై మరే ఇతర సినిమాలకు లేనటువంటి గందరగోళం నెలకొంది. మొదటగా ఈ చిత్రం మార్చి నెలలో ప్రేక్షకుల ముందుకు వస్తుందని చెప్పారు. అయితే, షూటింగ్ ఆలస్యమవడం, అలాగే థియేట్రికల్ హక్కుల అమ్మకం విషయంలో ఏర్పడిన జాప్యం కారణంగా విడుదల వాయిదా పడింది. ఈ సారి మాత్రం పక్కా చెప్పిన డేట్‌కి విడుదల చేస్తారు అనే టాక్ వినిపిస్తుంది. 'హరిహర వీరమల్లు' చిత్రంలో పవన్ కళ్యాణ్ వీరమల్లుగా బందిపోటు పాత్రలో కనిపించబోతున్నారు. బాబీ డియోల్ ఔరంగా జేబ్‌గా నెగటివ్ షేడ్ పాత్ర పోషించనున్నారు. నిధి అగర్వాల్ పవన్‌కి జోడీగా చేస్తోంది. వీరితోపాటు పలువురు భారీ కాస్టింగ్ సినిమాకి పని చేస్తున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com